మహేష్ సినిమాలో ప్రియాంకా చోప్రా

అమెరికా నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ప్రియాంకా

8 లో..



తెలుగు దినపత్రిక

RNI APTEL/1999/00110

# కబురు

KABURU TELUGU DAILY

సంపుటి : 23 సంచిక : 34 | శనివారం జనవరి 18 2025 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5


ఇదండీ..కబురు..






## స్కిల్ వర్సిటీకి టెక్నికల్ సహకారం

# సింగపూర్ యూనివర్సిటీతో ఎంఓయూ

### సిఎం రేవంత్ సమక్షంలో కీలక ఒప్పందం

**కబురు,హైదరాబాద్ జనవరి 17:**
నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ.. సింగపూర్ ప్రభుత్వ ఆధీనంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) సంస్థతో ఎంఓయు కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్‌ల సమక్షంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుబ్బారావు, ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ శుక్రవారం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. సింగపూర్ ఐటీఈ పదో తరగతి చదివే విద్యార్థుల స్థాయి నుంచి చదువు పూర్తి చేసిన యువత, ఆసక్తి ఉన్న ఏ వయసు వారికైనా.. పరిశ్రమలు, ఐటీ సంస్థల సహకారంతో జాబ్ రెడీ శిక్షణను ఇస్తుంది. 'స్కిల్స్ ఫర్ ఫూచర్, స్కిల్స్ ఫర్ లైఫ్' అనే నినాదంతో పనిచేస్తున్న ఐటీఈలో ప్రస్తుతం 28 వేల మంది శిక్షణ పొందుతున్నారు. మొత్తం వంద ఫుల్ టైమ్ కోర్సులకు ఆన్‌లైన్, క్యాంపస్ శిక్షణ ఇక్కడ అందుబాటులో ఉంటుంది. ఐటీఈకి ఐదు వేల పరిశ్రమలతో భాగస్వామ్యం ఉంది. పరిశ్రమలు తమకు అవసరమైన మానవ వనరులకు ఐటీఈలో నేరుగా శిక్షణనిచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ తన శిక్షకులకు ఐటీఈతో ట్రెయినింగ్ (ట్రెయినింగ్ ఫర్ ట్రెయినర్స్) ఇప్పించేలా ఒప్పందరం కుదుర్చుకుంది. తాజా ఎంఓయు వల్ల సింగపూర్ ఐటీఈ పాఠ్యాంశాలను మనం ఉపయోగించుకునే వీలు కలుగుతుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్‌లో పర్యటిస్తున్నారు. ముఖ్యమంత్రి తొలిరోజు పర్యటనలోనే ఈ కీలక ఒప్పందం జరిగింది. ముఖ్యమంత్రి సింగపూర్ పర్యటనలో తొలిరోజు విశేష స్పందన లభించింది. పర్యటనలో భాగంగా సింగపూర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) క్యాంపస్‌ను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు, అధునాతన సదుపాయాలను పరిశీలించారు.

మిగతాది 2లో



### పాత రేషన్ కార్డులు తొలగించడం లేదు

# కొత్త కార్డులను 26 నుంచి ఇవ్వబోతున్నాం


### విపక్షాల దుష్ప్రచారం నమ్మకండి

### మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ

**కబురు,కరీంనగర్,జనవరి 17:**
పాత రేషన్ కార్డులు తొలగిస్తారనే ప్రచారం అబద్ధమని, అలాంటివి నమ్మవద్దని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ నెల26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే పక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే తెలంగాణలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, పాత రేషన్ కార్డులు తొలగించడం లేదని స్పష్టం చేశారు. అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి జనవరి 26 నుండి కొత్త కార్డులు ప్రభుత్వం ఇస్తుందని, ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే.. సంబంధిత అధికారికి, ప్రజాప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వచ్చని మంత్రి పొన్నం చెప్పారు.

మిగతాది 2లో





- నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వింత ఆచారాలు,పోకడలు...
- డిప్యూటీ సీఎం కాదు సాక్షాత్తు సీఎం వచ్చినా ఆసుపత్రిలో మార్పు మాత్రం రాదు...
- ఈ ఇన్చార్జి సూపరింటెండెంట్ బాధ్యతలు ఇంకా ఎన్నేళ్లు...
- పూర్తి బాధ్యతలు కలిగిన సూపరింటెండెంట్ ఇక రారా..??
- ఈ ఆసుపత్రికి దిక్కు మొక్కు ఎవరు..?? ఇన్చార్జి సూపరింటెండెంట్ లేనా..??

## బట్టలు మోయడానికే వీల్ చైర్లు.. రోగులను మోయడానికి కాదు..

మిగతాది 2లో



## 31నుంచి బడ్జెట్ సమావేశాలు

**కబురు,న్యూఢిల్లీ, జనవరి 17:**
పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. రెండు విడతల్లో ఈ సమావేశాలు నిర్వహించనున్నారు. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి విడత, మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండో విడత సమావేశాలు జరగనున్నాయి. ఈ నెల 31న పార్లమెంట్‌లో రాష్ట్రపతి ప్రసంగంతో సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు.



## కృష్ణా నీటి వాటాల పాపం భారాసదే: మంత్రి ఉత్తమ్

**కబురు,హైదరాబాద్ జనవరి 17:**
నీటి వాటాల పాపం భారాసదేనని, పదేళ్ల పాటు తెలంగాణకు తీరని ద్రోహం చేశారని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మండిపడ్డారు. కృష్ణా జలాలను పదేళ్లుగా పట్టించుకోని భారాస నేతలు ఇప్పుడు నీతులు చెబుతున్నారని ఆక్షేపించారు. ఉమ్మడి ఏపీకి కేటాయించిన 811 టీఎంసీల్లో తెలంగాణకు 299, ఏపీకి 512 టీఎంసీలు వాడుకునేలా ఒప్పందం చేసుకొని రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టిందని విమర్శించారు.

02



## రేవంత్ ప్రభుత్వ వేధింపులు ఎక్కువయ్యాయి

### మాసాబ్ ట్యాంక్ పోలీస్ స్టేషన్ విచారణకు వచ్చిన కౌశిక్ రెడ్డి

**కబురు,హైదరాబాద్ జనవరి 17:**
హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాసబ్ ట్యాంక్ పోలీసు స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. తన న్యాయవాదితో కలిసి విచారణకు వచ్చారు. బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ విధులకు ఆటంకం కలిగించిన కేసులో కౌశిక్‌రెడ్డిని విచారించారు. గతేదాది డిసెంబర్ 4న ఫోన్ ట్యాపింగ్ జరిగిందని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు కౌశిక్‌రెడ్డి వెళ్లారు.

మిగతాది 2లో

## బ్రిజేష్ ట్రిబ్యునల్ ఉత్తర్వులను స్వాగతిస్తున్నాం

- ఇది ముమ్మాటికీ నాటి కెసిఆర్ ప్రభుత్వ విజయం
- ప్రకటనలో వెల్లడించిన మాజీమంత్రి హరీష్ రావు

**కబురు,హైదరాబాద్ జనవరి 17:**
కృష్ణా జలాల పంపిణీపై బ్రిజేష్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలు.. ముమ్మాటికీ కేసీఆర్ ప్రభుత్వ విజయమే అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. శుక్రవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. మొదటి నుంచి సెక్షన్ 3 ప్రకారం నీళ్లు కేటాయించాలని కేసీఆర్ పట్టుబట్టారని పేర్కొన్నారు. తాజాగా ట్రిబ్యునల్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను స్వాగతిస్తున్నామని హరీష్ రావు తన ప్రకటనలో తెలిపారు.



2 లో

తెలుగు దినపత్రిక
కబురు
RNI APTEL/1999/00110
KABURU TELUGU DAILY

## సంపాదకీయం



# గాజాలో శాంతి సాధ్యమేనా!

బాంబుల మోత ఆగుతుందంటే... తుపాకులు మౌనం పాటిస్తాయంటే... క్షిపణుల జాడ కనబడదంటే... ఇనుప డేగల గర్జనలు వినబడవంటే... నిత్యం మృత్యువు వికటాట్టహాసం చేస్తున్నచోట హర్షాతిరేకాలు వ్యక్తం కావటం సహజమే. అందుకే 15 నెలలుపైగా... అంటే 467 రోజులుగా రాత్రింబగళ్లు ప్రాణభయంతో కంటి మీద కునుకు లేకుండా గడిపిన గాజా ప్రజానీకం వీధుల్లోకొచ్చి పండుగ చేసుకున్నారు.అటు హమాస్ చెరలో మగ్గుతున్నవారి కుటుంబసభ్యులు సైతం ఆనందో త్సాహాలతో ఉన్నారు. ఇజ్రాయెల్–మిలిటెంట్ సంస్థ హమాస్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని మధ్యవర్తులుగా వ్యవహరించిన అమెరికా, ఖతార్ ప్రతినిధులు బుధవారం రాత్రి ప్రకటించగానే ప్రపంచం, ప్రత్యేకించి పశ్చిమాసియా ఊపిరి పీల్చుకున్నాయి. 'నేను దేశాధ్యక్షపదవి స్వీకరించబోయే జనవరి 20 నాటికి బందీలకు స్వేచ్ఛ లభించకపోతే సర్వనాశనం ఖాయమ'ని అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పక్షం రోజుల నాడు ప్రకటించారు.'నా హెచ్చరిక ఫలించబట్టే కాల్పుల విరమణ ఒప్పందం సాకారమైంద'ని ఇప్పుడు ఆయన అంటుంటే... 'నా అనుభవంలోనే అత్యంత కఠినమైన ఈ చర్చల ప్రక్రియను మొత్తానికి సుఖాంతం చేయగలిగాన'ని ప్రస్తుత అధ్య క్షుడు జో బైడెన్ చెబుతున్నారు. ఈ ఘనత ఎవరి ఖాతాలో పడాలన్నది తేలకముందే ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ మొండికేస్తున్నారు. తొలుత ఒప్పందాన్ని స్వాగతించిన ఆయనే ఇంకా తేలాల్సినవి ఉన్నాయంటున్నారు. ఒప్పందంపై ఆమోదముద్ర వేసేందుకు నిర్వహించాల్సిన కేబినెట్ సమావేశాన్ని నిలిపివేశారు. ఈలోగా నిన్న, ఇవాళ గాజాపై ఇజ్రాయెల్ సాగించిన బాంబు దాడుల్లో 19మంది పిల్లలు సహా 80 మంది చనిపోయారు. కాల్పుల విరమణ ఒప్పందం అమలవుతుందా లేదా, ఈ ప్రాంతంలో తాత్కాలికంగానైనా శాంతి నెలకొంటుందా అన్న అంశంలో సందిగ్ధత ఏర్పడింది. సుదీర్ఘకాలం ఘర్షణలతో అట్టుడికినచోట సాధారణ పరిస్థితులు ఏర్పడటం అంత సులభమేమీ కాదు. అందునా ఇజ్రాయెల్‌తో వైరమంటే మామూలుగా ఉండదు.ఇజ్రాయెల్ భూభాగంలోకి హమాస్ మిలిటెంట్లు చొరబడి 2023 అక్టోబర్ 7న విచ్చలవిడిగా కాల్పులు జరిపి 1,200 మంది పౌరులను హతమార్చటంతో పాటు, 251 మందిని బందీలుగా తీసు కెళ్లటంతో ఇదంతా మొదలైంది. హమాస్ మతిమాలిన చర్య తర్వాత ఇజ్రాయెల్ క్షిపణులు, బాంబులతో గాజా, వెస్ట్‌బ్యాంక్‌లపై సాగించిన దాడుల పర్యవసానంగా ఇంతవరకూ కొందరు హమాస్ కీలకనేతలతో పాటు 46,700 మంది పౌరులు చనిపోయారు. ఇందులో అత్యధికులు పిల్లలు, మహి ళలే. ఇతరులు నిత్యం చావుబతుకుల మధ్య రోజులు వెళ్లదీస్తున్నారు. ఇజ్రాయెల్ సైన్యం జారవిడిచే కరపత్రాలు సూచించిన విధంగా ఎటు పొమ్మంటే అటు వలసపోతూ అష్టకష్టాలు పడుతున్నారు.తిండీ, నీళ్లూ కరువై, అంతంతమాత్రం వైద్య సదుపాయాలతో జీవచ్ఛవాల్లా బతుకుతున్నారు. ఒక్కోటి 42 రోజులు (ఆరు వారాలు)ఉండే మూడు దశల కాల్పుల విరమణ ఒప్పందం సజావుగా అమలవుతుందా, మధ్యలో తలెత్తగల సమస్యలేమిటి అన్న ప్రశ్నలకు ఎవరి దగ్గరా సమాధానాల్లేవు. హమాస్ చెరలో ఇంకా 94 మంది బందీలు మిగిలారని, వారిలో 34మంది మరణించివుండొచ్చని ఇజ్రాయెల్ అంచనా. తొలి దశ అమల్లోవుండగా గాజా స్ట్రిప్ నుంచి ఇజ్రాయెల్ దళాలు వైదొలగాలి. ఆ తర్వాత పాలస్తీనా ఖైదీల విడుదలకు బదులుగా 33 మంది బందీలను హమాస్ విడుదల చేస్తుంది. ఒకసారంటూ ఒప్పందం అమలు మొదలైతే ఇరువైపులా ఉన్న బందీలను దశలవారీగా విడుదల చేస్తారు. గాజాకు భారీయెత్తున సాయం అందటం ప్రారంభమవుతుంది. ఒప్పందం ప్రకారం తొలి దశ కొనసాగుతున్న దశలోనే ఇజ్రాయెల్ రెండోదశ కోసం హమాస్‌తో చర్చించటం మొదలెట్టాలి.రెండో దశకల్లా బందీలతోపాటు దాడుల సందర్భంగా హమాస్‌కు చిక్కిన ఇజ్రాయెల్ ఆడ, మగ సైనికులు పూర్తిగా విడుదలవుతారన్నది అంచనా. అప్పుడు మొదలుకొని తొలి దశలో వున్న తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం శాశ్వత కాల్పుల విరమణగా మారుతుంది. మూడో దశ అంతా పునర్నిర్మాణంపై కేంద్రీకరిస్తారు. హమాస్ బందీలుగా ఉంటూ మరణించినవారి మృత దేహాలను అప్పగించాలి.కేవలం మొదటి దశకు మాత్రమే ప్రస్తుత ఒప్పందం పరిమితమనీ... కొత్తగా చర్చలు జరిగాకే రెండు, మూడు దశలకు సంబంధించి తుది నిర్ణయం ఉంటుందనీ ఇప్పటికే నెతన్యాహూ ప్రకటించారు. తొలి దశ పూర్తయ్యాక మళ్లీ యుద్ధం తప్పదన్న హామీ ఇవ్వకపోతే తమ ఆరుగురు మంత్రులూ తప్పుకుంటారని తీవ్ర మితవాదపక్ష నాయకుడు, జాతీయ భద్రతా మంత్రి బెన్‌గివర్ హెచ్చరించటం తీసిపారేయదగ్గది కాదు.లెబనాన్‌లోని హిజ్బొల్లాతో ఉన్న రెండు నెలల కాల్పుల విరమణ ఒప్పందం ప్రస్తుతం అంతంతమాత్రంగానే ఉంది. అక్కడ ఇరువైపులా కాల్పులు జరగని రోజంటూ లేదు. ఆ ఒప్పందం కూడా ఈనెల 26తో ముగుస్తుంది. ఇప్పుడు హమాస్‌తో కుదిరిన ఒప్పందం గతి కూడా అలాగే ఉంటుందా అన్నది ప్రశ్నార్థకం.సిరియాలో అసద్ నిష్క్రమణ, ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా నిమగ్నమైవుండటం, ఇరాన్ బల హీనపడటం, ట్రంప్ ఆగమనం వంటి పరిణామాలతో హమాస్‌లో పునరాలోచన మొదలయ్యాకే ఈ ఒప్పందానికి అంగీకరించింది. ఎనిమిదినెలల నాడు దాదాపు ఇవే షరతులు ప్రతిపాదిస్తే ఆ సంస్థ తిరస్కరించటం గమనార్హం. మొత్తానికి పశ్చిమాసియా తెరిపిన పడటానికి అన్ని పక్షాలూ చిత్తశుద్ధి ప్రదర్శించటం అవసరం. దాడులతో ఎవరినీ అణిచేయలేమని ఇన్నాళ్ల చేదు అనుభవాల తర్వాతైనా ఇజ్రాయెల్ గుర్తిస్తే మంచిది. ఎన్ని లోటుపాట్లున్నా ఘర్షణలు అంతరించాలి. శాంతి చిగురించాలి.

# బ్రిజేష్ ట్రిబ్యునల్ ఉత్తర్వులను స్వాగతిస్తున్నాం

మొదటిపేజీ తరువాయి

దీన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఘనతగా చెప్పుకోవడం సిగ్గు చేటు అని విమర్శించారు. అసలు ఏపీ పునర్విభజన చట్టం, సెక్షన్ 89 తెచ్చిందే కేంద్రంలోని కాంగ్రెస్ సర్కార్ అని గుర్తు చేశారు హరీష్ రావు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందే కాంగ్రెస్ అని విమర్శించారు. ఆ తప్పిదాన్ని సరిదిద్దేందుకు బీఆర్ఎస్‌కు పదేళ్ల కాలం పట్టిందన్నారు. కృష్ణా నదిలో న్యాయమైన వాటా దక్కే వరకు బీఆర్ఎస్ రాజీలేని పోరాటం చేస్తుందని హరీష్ రావు మరోసారి స్పష్టం చేశారు.కృష్ణా జలాల వివాదంపై బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ కీలక ఉత్తర్వులిచ్చింది. కేంద్ర ప్రభుత్వం 2023లో అంతర్రాష్ట్ర జల వివాద చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం జారీ చేసిన తదుపరి టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌పై మొదట రెండు రాష్ట్రాల వాదనలు వినాలని ట్రిబ్యునల్ నిర్ణయించింది. దీనిపై వాదనలు పూర్తయిన తరువాత ఏపీ పునర్విభజన చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం తుది వాదనలు వింటామని ట్రిబ్యునల్ ధర్మాసనం పేర్కొంది. తదుపరి వాదనలను ఫిబ్రవరి 19వ తేదీ నుంచి 21వ తేదీ వరకు జరుగనున్నాయి. ట్రిబ్యునల్ ఉత్తర్వుల ప్రకారం.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన నీటిలో ఎవరి వాటా ఎంత అన్నదానిపై వాదనలు విన్న తర్వాతే ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపుల అంశాన్ని ట్రిబ్యునల్ చేపట్టనుంది.

# పాత రేషన్ కార్డులు తొలగించడం లేదు

మొదటిపేజీ తరువాయి

కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం ఇందుర్తి మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ? 'జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే పక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుంది. తెలంగాణ ప్రజలకు కొన్ని అంశాలు చెప్పే ప్రయత్నం చేస్తున్నా. 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే తెలంగాణలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. ఇప్పుడు పాత 90 లక్షల రేషన్ కార్డులు చర్చ కాదు. గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేకుండా, కొత్తగా పెళ్లి అయిన వారికి, కొత్త కుటుంబాలు, మార్పులు చేర్పులు, అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి శుభవార్త చెబుతున్నా. అర్హత ఉన్న వారికి జనవరి 26 నుండి రేషన్ కార్డులు ఈ ప్రభుత్వం ఇస్తుంది. ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయి. రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే సంబంధిత అధికారి, ప్రజా ప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వవచ్చని తెలిపారు. 'పాత రేషన్ కార్డులు తొలగించడం లేదు. ఇందులో ఎలాంటి అనుమానం లేదు. ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే నమ్మవద్దు. కుల సర్వే ఆధారంగా అప్లికేషన్ల సమాచారంతో కొత్త రేషన్ కార్డులు వస్తున్నాయి. ఇందుర్తిలో 71 కొత్త రేషన్ కార్డులు వచ్చాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు వస్తున్నాయి. 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశాం. రైతు భరోసా 12 వేలు ఇస్తున్నాం. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తున్నాం. భూమి లేని రైతు కూలీలకు 12 వేలు ఇస్తున్నాం. ఇందుర్తి మండల ప్రతిపాదనలు పంపాం. రాష్ట్రంలో కొత్త మండలాలు ఏర్పడినప్పుడు ఇందుర్తి మండలం ఏర్పడుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. కాగా.. ఆరు గ్యారెంటీలను రేవంత్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తుంది. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఇప్పటికే పలు హామీలను రేవంత్ ప్రభుత్వం అమలు చేసింది. ఈ మేరకు రేషన్ కార్డులపై రేవంత్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. కొత్త రేషన్ కార్డులను ఈ నెల26 నుంచి జారీ చేస్తున్నట్లు ప్రకటించింది. కులగణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్లతోపాటు జీహెచ్ఎంసీ కమిషనర్‌కు క్షేత్రస్థాయి పరిశీలన కోసం పంపనుంది. మండల స్థాయిలో ఎంపీడీఓతోపాటు యూఎల్‌బీలో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం పక్రియకు బాధ్యులుగా చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లేదా జీసీఎస్‌ఓ పర్యవేక్షకులుగా ఉండేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# బట్టలు మోయడానికే వీల్ ఛైర్లు..

# రోగులను మోయడానికి కాదు..

కబురు న్యూస్,నిజామాబాద్,జనవరి 17 :





నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోజురోజుకో వింత పోకడలు ఆచారాలు కళ్ళకు కట్టినట్టు కనిపిస్తున్నాయి. ఆస్పత్రిలో స్వీపర్,స్కావెంజర్ స్థాయి నుండి ఉన్నత స్థాయిలో ఉన్న డాక్టర్ల సైతం వరకు మానవత దృక్పథాన్ని చూపించాల్సిందే తప్ప క్రూరత్వం కాదు..వైద్యో నారాయణ హరి అంటూ పెద్దలు మనకి వైద్యుల పట్ల ఉన్న సద్భావాన్ని వ్యక్తం చేశారు. అంటే వైద్యుడు భగవంతుడితో సమానంగా భావిస్తారు. అటువంటి వైద్య ఆలయంలో ఇటువంటి వింత చేష్టలు పోకడలు రోగులు,రోగి తాలూకా బంధువులకు ప్రతినిత్యం ఎదురవుతున్నాయి.దీన్ని మార్చేది ఎవరంటూ రోగులు, రోగుల తాలూకు బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొన్నటికి మొన్న భార్యను భర్త తన భుజాన వేసుకొని ఏడంతస్తుల మేడ వరకు తీసుకువెళ్లిన ఘటన మనమందరం మరవక ముందే మరో సంఘటన అందరి కళ్ళకు కట్టినట్టు ఆసుపత్రిలో కనిపించడంతో రోగులు,రోగి తాలూకా బంధువులు కట్టలు తెగిన ఆగ్రహానికి గురయ్యారు.ప్రస్తుత సంఘటన వివరాల్లోకి వెళితే శు క్రవారం ఉదయం ఆసుపత్రిలో ఓ మహిళ కాలు విరిగి వైద్యం కోసం ఆసుపత్రికి రాగా వీల్ చైర్లు ఉండి వారి వద్దకు తీసుకురాకపోగా ఓ వీల్ చైర్ లో బట్టలను తీసుకుపోతున్న దృశ్యాన్ని చూసిన రోగులు తీవ్ర ఆవేదన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆసుపత్రిలో సిబ్బంది ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని రోగులు రోగుల తాలూకా బంధువులు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకొని మరో ఇన్చార్జి సూపరింటెండెంట్ ని తీసుకువచ్చినా మార్పులు మాత్రం కనిపించే అవకాశాలు తక్కువే ఉన్నాయి. ప్రభుత్వం సైతం ఈ ఇన్చార్జిలతో కాలం గడపటంలో ఆంతర్యం ఏమిటో అంతుచిక్కని పరిస్థితి ఏర్పడింది. నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రభుత్వం ఎన్ని రకాల వైద్య పరికరాలు,సౌకర్యాలు అందజేసిన సిబ్బంది తీరు మాత్రం మారటం లేదు.మార్పు రావడం లేదు. అవసరమైతే ఇలాంటి సిబ్బందిని అక్కడి నుండి తొలగిస్తే తప్ప మార్పు రాదని రోగులు రోగుల తాలూకు బంధువులు కోరుతున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారు ఎవరైనా చివరికి వైద్యులైనా వారిపై కూడా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని వారిని తొలగిస్తే తప్ప మార్పులు వచ్చేలా లేవు. నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో భయంతో కూడిన విధులను నిర్వర్తించినప్పుడే అక్కడ చక్కటి వాతావరణం రోగులకు అనుకూలంగా మార్పు చెందే అవకాశాలు ఉన్నాయి. అక్కడి కిందిస్థాయి సిబ్బందికి పై స్థాయి అధికారులు అన్న పట్టింపు భయము అసలే లేదు. సిబ్బందికి మానసిక కౌన్సిలింగ్ ఇస్తూ,ఉద్యోగ బాధ్యతలను గుర్తు చేస్తే తప్ప అక్కడ మార్పు వచ్చే అవకాశం కనబడదని రోగులు రోగుల తాలూకా బంధువులు వాపోతున్నారు. ఇక డిప్యూటీ సీఎం వచ్చి ఆసుపత్రి మొత్తం కలియ తిరిగినా మార్పు రాలేదంటే,సాక్షాత్తు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి వచ్చిన మార్పు రాదంటూ రోగులు వెక్కిరిస్తున్నారు. ఇకనైనా జిల్లా అధికార యంత్రాంగం, ప్రభుత్వం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి ఆసుపత్రిని సక్రమ మార్గంలో నడిచే విధంగా మార్పు తేవాలని కోరుతున్నారు. ఇకనైనా ఇన్చార్జి సూపరింటెండెంట్ ల సంప్రదాయానికి స్వస్తి పలికి పూర్తిస్థాయి సూపర్ సూపరింటెండెంట్ ను నియమించాలని రోగులు రోగుల తాలూకా బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

# స్కిల్ వర్సిటీకి టెక్నికల్ సహకారం

మొదటిపేజీ తరువాయి

అక్కడ శిక్షణను అందిస్తున్న దాదాపు 20 రంగాలకు చెందిన నిపుణులు, కాలేజీ సిబ్బందిని కలిసి మాట్లాడారు. అనంతరం ఐటీఈ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. హైదరాబాదులోని ఫోర్త్ సిటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. వివిధ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా వివిధ కోర్సులు నిర్వహిస్తున్న తీరును ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. నైపుణ్యాల అభివృద్ధి (స్కిల్ డెవెలప్మెంట్) శిక్షణలో భాగస్వామ్యం కోసం పరస్పర సహకారం అందించాలని కోరారు. దీనిపై ఐటీఈ ప్రతినిధి బృందం సానుకూలంగా స్పందించింది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో కలిసి పని చేసేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. చర్చల అనంతరం నైపుణ్యాల అభివృద్ధిలో కలిసి పని చేసేందుకు ఐటీఈ, స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. త్వరలోనే ఐటీఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌ను సందర్శించనుంది. కాగా.. ఉదయం సింగపూర్ విదేశాంగ మంత్రి వీవీఎన్ బాలకృష్ణతో రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. గ్రీన్ ఎనర్జీ, మూసీ పునరుజ్జీవనం, పర్యాటకం, విద్య, ఐటీ, నైపుణ్య నిర్మాణంపై వారు చర్చించారు. సీఎంతో పాటు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్‌రంజన్ భేటీలో పాల్గొన్నారు.

# కృష్ణా నీటి వాటాల పాపం భారాసదే: మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

భారాస ప్రభుత్వం చేసుకున్న చీకటి ఒప్పందంతోనే తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్న ఆయన.. తాత్కాలిక కేటాయింపులపై ప్రతి ఏడాది సంతకాలు చేసింది భారాస నేతలు కాదా? అని ప్రశ్నించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 70 శాతం వాటా రావాలనే వాదనను లేవనెత్తింది కాంగ్రెస్ ప్రభుత్వం అని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణకు దక్కాల్సిన వాటా విషయంలో భారాస ప్రభుత్వ వైఖరిని కాంగ్రెస్ నిలదీసినందుకే సెక్షన్ (3) అంశం తెరపైకి వచ్చిందన్నారు. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌కు ఓకే చెప్పిందని పేర్కొన్నారు. ఇందులో భారాస గొప్పతనమేమీ లేదని ఉత్తమ్ వ్యాఖ్యానించారు.

బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ నిర్దిష్ట కాల వ్యవధిలో కేటాయింపులు జరిగేలా గడిచిన పదేళ్లలో ఎందుకు ఒత్తిడి చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ ద్వారా త్వరగా నీటి కేటాయింపులు చేయాలని కేంద్రంపై ఒత్తిడి పెంచినట్లు వివరించారు. భారాస హయాంలోనే ఏపీ ప్రభుత్వం కృష్ణా జలాలను అడ్డగోలుగా తరలించిందని, పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని అదనంగా మరో 44 వేల క్యూసెక్కులకు పెంచిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. రాయలసీమ ఎత్తిపోతల, 80 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో పోతిరెడ్డిపాడు విస్తరణ పనులకు ఏపీ అనుమతులు జారీ చేస్తే భారాస ప్రభుత్వం ఎందుకు చూసీ చూడనట్లు వ్యవహరించిందని ఆరోపించారు.

# రేవంత్ ప్రభుత్వ వేధింపులు ఎక్కువయ్యాయి

మొదటిపేజీ తరువాయి

సీఐ వాహనానికి తన వాహనం అడ్డుపెట్టి అనుచరులతో హల్‌చల్ చేశారు. దీంతో పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు. మాసబ్ ట్యాంక్‌లో విచారణ ముగిసిన అనంతరం కౌశిక్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ...రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏ విధంగా వేధిస్తుందో అందరూ గమనిస్తున్నారని విమర్శించారు. బాధ్యతగల పౌరుడిగా విచారణకు సహకరించేందుకు పోలీసు స్టేషన్‌కు వచ్చినట్లు చెప్పారు. 'గతంలో బంజారాహిల్స్‌లో పిటిషన్ ఇచ్చేందుకు సీఐ దగ్గరికి వెళ్తే ఆయన లేచి పరుగులు పెట్టబోయారు. బాధ్యత గల ఎమ్మెల్యేగా నేను స్టేషన్‌కు వెళ్లినప్పుడు సీఐగా ఆయన బయటికి పరుగులు పెట్టొచ్చా అన్నారు. ప్రజాప్రతినిధులు ప్రభుత్వ కార్యాలయానికి వచ్చినప్పుడు రిసీవ్ చేసుకోవాలా వద్దా? సీఐ బయటికి వెళ్తున్న క్రమంలో.. నేను పిటిషన్ ఇచ్చేందుకు వచ్చానని చెప్పాను. పిటిషన్ తీసుకొని వెళ్తే అయిపోతుంది కదా అన్నాను. పిటిషన్ ఇచ్చిన రెండు గంటల తర్వాత నాపై కేసులు నమోదు చేశారు. వందలాది మంది పోలీసులను మరుసటి రోజు నా ఇంటికి పంపించారు. డోర్లు పగులగొట్టి నా బెడ్‌రూమ్ దగ్గరికి వచ్చి అరెస్టు చేశారు. నా ఇంటి డోర్లు పగులగొట్టే హక్కు పోలీసులకు ఎవరు ఇచ్చారు? నా బెడ్‌రూమ్ దగ్గరికి వచ్చి అరెస్టు చేసేందుకు నేను క్రిమినల్‌నా' అని కౌశిక్‌రెడ్డి ప్రశ్నించారు.

# బాన్సువాడ పట్టణంలో విద్యుత్ సరఫరకు అంతరాయం... ఏఈ సంతోష్ కుమార్



కబురు న్యూస్ బాన్సువాడ, జనవరి 17

బాన్సువాడ పట్టణంలోని పలు కాలనీలలో విద్యుత్ మరమ్మత్తు పనులు శనివారం చేపట్టనున్నట్లు కావున విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు పట్టణ ఏఈ సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ అంతరాయం కలగనున్నట్లు కావున పట్టణ విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.

# రేషన్ కార్డుల క్షేత్రస్థాయి సర్వేను పరిశీలించిన అధికారులు



కబురు న్యూస్, బాన్సువాడ, జనవరి 17

బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామంలో జరుగుతున్న రేషన్ కార్డుల క్షేత్రస్థాయి సర్వేను శుక్రవారం ఎంపీడీవో బషిరుద్దీన్, ఎంపీవో సత్యనారాయణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల కొరకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఉన్నవారికి మాత్రమే రేషన్ కార్డులను అందజేయడం జరుగుతుందన్నారు. నూతనంగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిని క్షేత్రస్థాయిలో వారి వద్దకు వెళ్లి వివరాలను నమోదు చేయడం జరుగుతుందని, గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటు చేసి గ్రామసభలో అభ్యంతరాలను ప్రజలు తెలియజేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, పంచాయతీ సిబ్బంది చాంద్, గ్రామస్తులు ప్రవీణ్,రమేష్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే ప్రభుత్వ లక్ష్యం.. సిజిఆర్ఎఫ్ చైర్మన్ నారాయణ



కబురు న్యూస్ బాన్సువాడ జనవరి 17

విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే ప్రభుత్వ లక్ష్యమని సిజిఆర్ఎఫ్ చైర్మన్ నారాయణ అన్నారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని డివిజనల్ విద్యుత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వినియోగదారుల నుండి ఫిర్యాదులను సలహాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించడంతోపాటు, సిబ్బంది అనునిత్యం వినియోగదారులకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిఈ ప్రభాకర్ రావు, యస్ఈ శ్రావణ్ కుమార్, ఉద్యోగులు కిషన్, ఏడిఈ సంజీవరావు, కనకరాజు, టౌన్,రూరల్ ఏఈలు సంతోష్ కుమార్, లైన్ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, అనిల్ కుమార్, అరవింద్ అవినాష్ ,ప్రదీప్,ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీని మర్యాద పూర్వకంగా కలిసిన పార్టీ ఇంచార్జ్ ఏనుగు



కబురు న్యూస్, హైదరాబాద్ జనవరి 17

హైదారాబాద్ లోని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ ను వారి నివాసంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి గణేష్, కాంగ్రెస్ నాయకులు యలమంచిలి శ్రీనివాసరావు, అమ్జాద్,నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20 లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు...
- బాల్కొండ,ముప్కాల్,ఆర్మూర్ మండలాల్లో ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ తనిఖీ...









కబురు న్యూస్,నిజామాబాద్,జనవరి 17 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం పరిశీలించారు. ముప్కాల్ మండలం నాగంపేట్, బాల్కొండ మండలం జలాల్పూర్, ఆర్మూర్ మండలం ఫత్తేపూర్ గ్రామాలలో సర్వే బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను పరిశీలించారు.జలాల్పూర్ శివారులోని ఆయా సర్వే నంబర్లలో గల రైతులకు సంబంధించిన పట్టా భూములను,అసైన్డ్ స్థలాలను పరిశీలించి,అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని,తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ,జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఫీల్డ్ వెరిఫికేషన్ కొనసాగుతోందని తెలిపారు.ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వే నెంబర్ల వారీగా క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతోందన్నారు.అదేవిధంగా ఆహార భద్రతా కార్డులను అర్హత కలిగిన కుటుంబాలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికార బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు.ఈ నెల 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన వారి జాబితాలను రూపొందించి,21 నుండి 24 వ తేదీ వరకు ఎంపీడీఓలు,తహసీల్దార్లు,మండల స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో వాటిని ప్రవేశపెట్టి చదివి వినిపించడం జరుగుతుందన్నారు.గ్రామ సభ ఆమోదం మేరకు లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్ లో నమోదు చేస్తామన్నారు.ఈ నెల 26 వ తేదీన ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు,ఆహార భద్రత (రేషన్ కార్డులు),ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు శ్రీకారం చుట్టి లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చనుందని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్,ఆయా మండలాల స్పెషల్ ఆఫీసర్లు స్రవంతి, రసూల్ బీ, బాల్కొండ ఎంపిడిఓ విజయభాస్కర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# రాబోయే ఎన్నికలలో గెలుపు కోసం సమిష్టిగా పనిచేయాలి...







- ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి..

కబురు న్యూస్,బోధన్ జనవరి 18.. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సమిష్టిగా పనిచేయాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సూచించారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని లయన్స్ కంటి ఆసుపత్రి ఆడిటోరియం భవనంలో బోధన్ ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమిష్టిగా పని చేసి పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలన్నారు. ముందుగా పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ నమూనా భవనానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. పట్టణంలోని గంజ్ రోడ్ లో గల షిరిడీ సాయిబాబా ఆలయంలో సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం నీటి పారుదల శాఖ అతిథి గృహంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్, తహసిల్దార్ విఠల్, బోధన్ ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో కుసంస్కారి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

- కుసంస్కారి అంటున్న ఏనుగు సుదర్శన్ రెడ్డి

- బిజెపి పార్టీ మేడ్చల్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి



దినపత్రిక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మేడ్చల్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి. మేడ్చల్ నియోజకవర్గం లో గురువారం నాడు పలు అభివృద్ధి కార్యక్రమాల కొరకు విచ్చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డిని మేడ్చల్ ప్రభుత్వ ఆసుపత్రి విషయంలో ఆయన అలసత్వాన్ని ప్రశ్నించిన బిజెపి సీనియర్ నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డిపట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన అంశంపై పాతూరి సుధాకర్ రెడ్డిని కలిసిన తరువాత బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షురాలు జల్లి శైలజ,సీనియర్ నాయకులు మురళీధర్ గుప్తా జాకటప్రేమ దాస్ హేమలత రెడ్డి,యువ నాయకులు రాగం అర్జున్,వంశీ విజయ్,గౌలికర్ మహేష్,వంశీధర్ రెడ్డి తదితరులతో కలిసి సుదర్శన్ రెడ్డి ప్రెస్ మీట్.దాదాపు మూడు నాలుగు దశాబ్దాలుగా మల్లారెడ్డి విద్య వైద్యం పేరుతో పేదోళ్ల ను దోపిడీ చేస్తున్న సమయంలో ప్రజల పక్షాన సమాజంలో అనేకమంది పోరాటాలు చేశారు.అటువంటి వ్యక్తుల్లో మేడ్చల్ మున్సిపాలిటీ చెందిన పాతూరి సుధాకర్ రెడ్డి ఒకరు గత పది సంవత్సరాల కాలంలో ఎంపీగా ఎమ్మెల్యేగా నియోజకవర్గ సమస్యలపై అభివృద్ధి విషయంపై ఎటువంటి దృష్టి పెట్టని దౌర్భాగ్యుడు మల్లారెడ్డి.తన డబ్బు బలంతో ఎన్నికల్లో గెలుపొందడం తరువాత అధికార పార్టీలతో లాలూచీ రాజకీయాలు చేయడము మల్లారెడ్డికి వెన్నతో పెట్టిన విద్య.నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు సరైనటువంటి సౌకర్యాలు లేక కొట్టుమిట్టాడుతున్నటువంటి పరిస్థితి.పేద విద్యార్థులు విద్యను అభ్యసించడం కోసం డిగ్రీ కళాశాల కొరకు సంవత్సరాలుగాగోడువెల్లబోసుకున్న పట్టించుకోని పాపాత్ముడు మల్లారెడ్డి.లక్షకు పైగా జనాభా ఉన్న నియోజకవర్గ కేంద్రం మేడ్చల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమైన మల్లారెడ్డి.ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న సుధాకర్ రెడ్డి అన్న లాంటి వారి ప్రశ్నకు సమాధానం లేక ఆయనను జిగుత్సాకరంగా దూషించడం మల్లారెడ్డికేచెల్లింది.ఇకముందు మల్లారెడ్డి ప్రజాబాహుల్యంలో ప్రశ్నించే వారికి సమాధానం చెప్పలేక ఇటువంటి ఎదురు దాడికి దిగితే సహించేది లేదు.

సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన సుధాకర్ అన్నకి పార్టీ పూర్తిగా అండగా ఉంటుంది. అని ఏనుగు సుదర్శన్ రెడ్డి చెప్పారు

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే దన్పాల్ భూమిపూజ



– పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే ధన్ పాల్...

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,జనవరి 17 :**

జిల్లా కేంద్రంలోని 35వ డివిజన్ శివాజీ విగ్రహం జైన్ మందిర్,36వ డివిజన్ చత్రపతి హనుమాన్ మందిర్ వద్ద ,37వ డివిజన్ అంబేద్కర్ కాలనీ ఎస్సీ సంఘం వద్ద మరియు 43 వ డివిజన్ లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు.శుక్రవారము రోజున మున్సిపల్ నగర మేయర్ నీతు కిరణ్ తో పాల్గొని భూమి పూజ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,14 రోజున ఫైనాన్స్ ధ్వరా ప్రతి డివిజన్ కు పదిలక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.అందులో భాగంగా నగరంలో పలు డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాలు సీసీ రోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.సీసీ రోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనులు నాణ్యతతో ఎటువంటి జాప్యం లేకుండా త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించడం జరిగింది.నిజామాబాదు అర్బన్ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా నియోజకవర్గం అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు వంద కోట్లు మంజూరు చేయాలనీ ఇంచార్జ్ మంత్రి జూపల్లి,ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు 35 వ డివిజన్ ఎర్రం సుధీర్,36 వ డివిజన్ మాస్టర్ శంకర్,37 వ డివిజన్ ఉమా రాణి,ముత్యాలు,43 వ డివిజన్ స్రవంతి రెడ్డి,స్థానిక నాయకులు, కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బిసిటియు క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా జడ్జి



– జిల్లా జడ్జి కుంచాల సునితా...

**కబురు న్యూస్,నిజామాబాద్,జనవరి 17 :**

బిసి ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ను జిల్లా జడ్జి కుంచాల సునీత ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కుంచాల సునితా మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినులకు అందరికీ సానిటరీ నాప్కిన్స్ అందేలా చూడాలన్నారు.తనవంతు బాధ్యతగా 4 పాఠశాలలో అందిస్తానని మిగతా దాతలు కూడా స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్,ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ,వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టాల రామకృష్ణ,గౌరవ అధ్యక్షులు కైరంకొండ బాబు,బిసిటియు మహిళా అధ్యక్షురాలు నునుగొండ విజయలక్ష్మి,రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి నర్సయ్య,గౌరవ సలహాదారులు రమణ స్వామి,మాక్లూర్ మండల బిసిటియు అధ్యక్షులు గంగోనె సంజీవ్,రఘువీర్,శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదరహిత ప్రయాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలి.. ఆర్టీవో శ్రీనివాస్

**కబురు న్యూస్ బాన్సువాడ జనవరి 17**

రోడ్లపై ప్రయాణించే వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలు పాటించి ప్రమాద రహిత ప్రయాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం బాన్సువాడ ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రత నియమాలపై ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి హెల్మెట్, కార్లు, భారీ వాహనాల్లో ప్రయాణించేవారు సీటు బెల్టు ధరించి, డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, ప్రమాదాలు జరగడం వలన ఎంతో మంది జీవితాలు అర్ధాంతరంగా వారి కుటుంబాలు రోడ్డుపై పడుతున్నయన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై




ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి వాహన దారులకు నిబంధనలపై అవగాహన కల్పించినట్లయితే ప్రమాదాలు జరగకుండా ఆస్కారం ఉంటుందన్నారు.



ఎటువంటి ప్రమాదాలు లేకుండా విధులు నిర్వహించిన డ్రైవర్లు అబ్బాస్ ఆలీ, పీవీ రెడ్డి, గణేష్ లను షాల్వతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ సరితా దేవి, సీఐ జాను బాయ్, సూపరిండెంట్ బసంత్, రాజారాం, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసులకు భారీకేడ్లను అందజేసిన మెడికవర్ ఆసుపత్రి




**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్, జనవరి 17 :**

నిజామాబాద్ మెడికవర్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ నియంత్రణ కొరకు ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసే భారికేడ్లేను ట్రాఫిక్ ఏసీపీకి అందజేశారు.శుక్రవారం మెడికవర్ ఔట్ పేషంట్ ఆసుపత్రి ప్రాంగణం ఎదుట నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ లోని ట్రాఫిక్ పోలీసులకు 50 భారికేడ్లను ఆసుపత్రి యాజమాన్యం తరపున ఆసుపత్రి హెడ్ స్వామి ట్రాఫిక్ ఏసిపి నారాయణకి అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రసాద్ ఎస్సైలు ట్రాఫిక్ సిబ్బంది,మార్కెటింగ్ హెడ్ వినయ్ కుమార్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# గత పాలకుల నిర్లక్ష్యం వల్లే నా భూమి కబ్జాకు గురైంది

– అట్రాసిటీ కేసులు పెడుతమంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి....

**కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,జనవరి 17 :**

భూకబ్జా దారుల నుండి తన భూమిని తనకు ఇప్పించి న్యాయం చేయాలనీ నిజామాబాద్ నగరవాసి అదే ప్రవీణ్ వేడుకొన్నారు. శుక్రవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ.. తన భూమికి సంబందించిన అన్ని లింక్ డాక్యుమెంట్లు ఉన్నాయని,కొందరు నకిలీ పట్టాలు సృష్టించి అట్రాసిటీ కేసులు పెడుతమంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. రాజకీయంగా ఎదిగిన వ్యక్తులు ఏ పార్టీ అధికారంలో అంటే ఆ పార్టీ



కి కొమ్ము కాస్తూ కబ్జాలకు పాల్పడుతున్నారని అన్నారు.ఎం అర్ ఓ కార్యాలయంలో,మున్సిపల్ లో కొంత మంది అధికారులు అమ్ముడు పోవడం వల్లనే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయన్నారు. కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు నకిలీ పట్టాలు సృష్టించి ప్లాట్ కబ్జా చేశారని . అమర్ సింగ్ అనే వ్యక్తి వీర్ రాజ్ పేరిట నకిలీ పట్టా సృష్టించి 2018లో కబ్జా చేశారని,ఇంజక్షన్ ఆర్డర్ రావడం వల్ల ఇన్ని రోజులు నేను బయట పెట్టలేక పోయానన్నారు.. కొందరు కలిసి మూటలుగా ఏర్పడి కబ్జా లు చేస్తున్నారని . బీసీ కమిషన్ వచ్చినపుడు వారికి బీసీ అట్రాసిటీ పెట్టాలని వినతి పత్రం సమర్పించామని అన్నారు. ఎం అర్ ఓ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం కింద అడిగితే పత్రాలు కాలిపోయినట్లు ఇస్తున్నారని,ఈ విషయమై 2023లో సీపీ కి పిర్యాదు చేశామన్నారు.కేసు ఉండగానే మున్సిపల్ అధికారులు లంచాలు తీసుకొని ఇల్లుకు పర్మిషన్ ఇచ్చారన్నారు.వీర్ రాజ్ ఇప్పుడు బ్రతికి లేదని ఆయన కుమారునితో కలిసి తాను రూరల్ సీఐ కు పిర్యాదు చేశామని తమకు ఆ భూమితో ఎలాంటి సంబంధం లేదని చెప్పడన్నారు. కబ్జాదారుల చెర నుండి నా భూమిని నాకు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.

# పసుపు బోర్డు చైర్మన్ ను సత్కరించిన బోధన్ బీజేపీ నాయకులు...



**కబురు న్యూస్, బోధన్ జనవరి 17..**




జాతీయ పసుపు బోర్డు చైర్మన్ గా నూతనంగా నియమితులైన బిజేపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి ని బోధన్ బీజేపీ నాయకులు ఘనంగా సత్కరించారు. శుక్రవారం పల్లె గంగారెడ్డి ని ఆయన నివాసంలో బోధన్ బీజేపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, బిజేపి పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రామరాజు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్, నాయకులు ప్రతాప్ గుప్తా, సంగ్రామ్ పటేల్, ధర్మన్న, ప్రధాన కార్యదర్శులు వాసు, అరవింద్, సాయినాథ్, గుంత గంగాధర్, ఫన్నీ, తదితరులు ఉన్నారు.

# పదేళ్ళుగా ఆధీనంలో ఉన్న భూమిని అధికారుల తప్పుడు రిపోర్టులతో కబ్జా

**కబురు న్యూస్,నిజామాబాద్,జనవరి 17 :**

నిజామాబాద్ నగరంలోని నాగారం శివారులో 2164 సర్వే నంబర్ లోని భూమిని అధికారులు ఇచ్చిన తప్పుడు రిపోర్టులతో కబ్జా చేస్తున్నారని బాధితులు సయ్యాద్ నేమత్ అనే వ్యక్తి ఆరోపించారు.నాగారం శివారులోని ప్రముఖ మైనార్టీ విద్యా సంస్థ ప్రక్కన గల భూమిని పది సంవత్సరాల క్రితం సయ్యాద్ ఖమర్ భానుకు ప్రభుత్వం కేటాయించిందన్నారు.అది 2009 నుంచి దానిని తామే అనుభవిస్తున్నామని తెలిపారు.అయితే ఇటీవల రెవెన్యూ,ల్యాండ్ సర్వే అధికారులు గతేడాది సర్వే నంబర్ ను వేరే నంబర్ భూమి అక్కడ ఉందని తప్పుడు రిపోర్టులు ఇచ్చారని



తెలిపారు.సంబంధిత భూమి ప్రభుత్వ భూమిని మార్చి ప్రైవేట్ పట్టా భూమిగా చూపడం దారుణమన్నారు. అంతేగాకుండా అటవిశాఖకు ఎన్ వోసీ కోసం దరఖాస్తు చేసిన ఎలాంటి అనుమతులు లేకపోయినప్పటికీ సంబంధిత భూమిని కబ్జా చేయడం దారుణమని అధికారుల అవినీతిపై,అక్రమాలపై జిల్లా కలెక్టర్ తో పాటు ఉ న్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.సంబంధిత భూమిలో ఎలాంటి అనుమతులు లేకున్నా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఈ విషయంపై తహ సీల్దార్ తో పాటు మున్సిపల్ కమిషనర్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# మెట్ పల్లి ఆర్డీవో తో కలిసి రేషన్ కార్డ్ సర్వేలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు .

**కబురు న్యూస్, ప్రతినిధి, మెట్.పల్లి, జనవరి 17.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేయబోతున్న రేషన్ కార్డు పంపిణీ కోసం నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ మెట్ పల్లి పట్టణంలో నిర్వహించిన సర్వేలో మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ తో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు 17వ వార్డులో పర్యటించారు .ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికలమేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో భాగంగా అర్హులైన ప్రతిఒక్కరికి రేషన్ కార్డ్ అందిస్తుందని అందులో భాగంగానే ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో తో పాటు మెట్పల్లి మండల రెవెన్యూ అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ ,ఏఓ ఏ,ఈఇతర అధికారులతో పాటు మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజిరెడ్డి, పుదరి నర్సాగౌడ్, తుమ్మనపల్లి రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## గడువులోగా సర్వే పూర్తి చేయాలి...
## పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక...



- ఎంపీడీవో కృష్ణ ప్రసాద్...

**కబురు న్యూస్, శంకర పట్నం జనవరి 17**
ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గడువులోగా లబ్ధిదారుల ఎంపిక సర్వే పూర్తి చేసి నివేదికలు అందజేయాలని శంకరపట్నం మండల ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ సర్వే అధికారులను, బృందం సభ్యులను ఆదేశించారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం, కేశవపట్నం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక క్షేత్రస్థాయి పరిశీలన చేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక క్షేత్రస్థాయిలో నిర్వహించి గడువులోగా నివేదికలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే శాఖ పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కాసగొని ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి డి నరసయ్య సర్వే బృందం తదితరులు ఉన్నారు.

## మత్స్య గిరింద్ర స్వామి గుట్టపై గల ఫంక్షన్ హాల్ త్వరలో ప్రారంభం....



- చైర్మన్ మల్లారెడ్డి...

**కబురు న్యూస్, శంకరపట్నం జనవరి 17**
కోరిన కోరికలు తీర్చి కొంగు బంగారమయ్యే మహిమాన్వితుడు శ్రీ మత్స్య గిరింద్ర స్వామి దేవస్థానం ప్రాగణములో గుట్టపై గల ఫంక్షన్ హాల్ త్వరలో ప్రారంభించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా గుట్టపై గల ఫంక్షన్ హాల్ ఆవరణలో మాట్లాడారు. భక్తుల సౌకర్యార్థం దేవాలయాల అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము ప్రత్యేక చర్యలు తీసుకుందని అందులో భాగంగా కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం కొత్తగట్టుగుట్టపై గల శ్రీ మత్స్య గిరింద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మాణం నిర్మాణం చేసిన ఫంక్షన్ హాల్ పూర్తి అయిందని, త్వరలో మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేతులమీదుగా ప్రారంభించడం జరుగుతుందని మల్లారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు గరిగే ప్రభాకర్, తీగల కుమారస్వామి కాంగ్రెస్ నాయకులు కత్తెరమల రత్నం, తదితరులు ఉన్నారు.

## ఐసిడిఎస్ అంగన్వాడి సేవలు వినియోగించుకోవాలి...

- మహిళల చిన్నారుల ఆరోగ్యం ప్రభుత్వ లక్ష్యం...
- కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహారం...
- సిడిపిఓ శ్రీమతి



**కబురు న్యూస్, శంకరపట్నం జనవరి 17**
మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ కేంద్రాల ద్వారా మహిళల చిన్నారుల రక్షణ కోసం పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నామని, అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని, ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీమతి అన్నారు. శుక్రవారం కలెక్టర్ ఉత్తర్వల మేరకు కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరా పట్నం మండలం మొలంగూర్ గ్రామంలో ఫ్రైడే ఫ్రైడే గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి ఓ శ్రీమతి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల చిన్నారుల రక్షణ కోసం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్యం కోసం చిన్నారుల ఆరోగ్యం కోసం ప్రత్యేక హెల్త్ క్యాంపులను నిర్వహించడం జరుగుతుందని, ఐసిడిఎస్ అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించడం తోపాటు, ఆరోగ్య రక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారి గోట్టే శ్రావణ్ కుమార్, అంగన్వాడి సూపర్వైజర్, అంగన్వాడి టీచర్లు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ కు జిల్లా క్రీడాకారులు

**కబురు న్యూస్,నిజామాబాద్ స్పోర్ట్స్, జనవరి 17 :**

మహారాష్ట్ర రాష్ట్రంలోని నాగపూర్ జిల్లాలో జరిగే 62వజాతీయ స్థాయి జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ కు తెలంగాణ బాలుర,బాలిక జట్టు ను ఎంపిక చేసి వారికీ తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో సన్నదత శిబిరాన్ని ఈనెల 11వ తేదీ నుంచి 16 వరకు ఏఎస్ రావు నగర్ మారుతి బాల్ బ్యాట్మెంటన్ గ్రౌండ్స్ లో సన్నదత శిబిరం నిర్వహించడం జరిగింది,సన్నదాత శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించి తుది జట్టు ను ఎంపిక చేశారు.తుది జట్టులో జిల్లా క్రీడాకారులు
సాయి శివ,పండరి,స్ఫూర్తి ఎంపికైనట్లు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అధ్యక్ష కార్యదర్శులు మానస,గణేష్ బి.శ్యామ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయి





రాణించినట్లు జాతీయ స్థాయిలో సైతం ప్రాణించి రాష్ట్ర జట్టును విజయపథంలో నిలపాలని ఆకాంక్షించారు.క్రీడాకారుల ఎంపిక పట్ల తెలంగాణ



బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి వివి రమణ,జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షులు మానస గణేష్,ప్రధాన కార్యదర్శి శ్యామ్,ఉపాధ్యక్షులు కిషోర్, కిషన్,రంజిత్ నరసయ్య,రాజ్ కుమార్,వ్యాయమా ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డి,మల్లేష్ గౌడ్,కోశాధికారి రాజేశ్వర్,కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నర్సింగరావు,కార్యదర్శి కృష్ణమూర్తి,తెలంగాణ రెసిడెన్షియన్స్ స్కూల్ డిస్టిక్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నీరజ,సంఘ సభ్యులు నాగేష్,మాధురి సురేష్, వినోద్,భాగ్య,సీనియర్ క్రీడాకారులు తదితరులు అభినందించారు.

# నర్సాపూర్ కేంద్రంలో నవోదయ ప్రవేశ ఎంపిక పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

- ప్రభుత్వం నిర్వహిస్తున్న నవోదయ ప్రవేశ పరీక్షకు సర్వం సిద్ధం
- క్లస్టర్ లెవెల్ అధికారి డా. రవి
- బ్లాక్ లెవెల్ అధికారి డి. తారా సింగ్

**కబురు న్యూస్, దినపత్రిక సంగారెడ్డి జిల్లా/ మెదక్ జిల్లా**
జవహర్ నవోదయవిద్యాలయం వర్గల్ లో2025-26 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతిలో ప్రవేశాలకు ఎంపిక పరీక్ష నిర్వహించేందుకు ఈరోజు ఏర్పాటు చేయడం జరిగింది ఏర్పాట్లను పరిశీలించడానికి క్లస్టర్ లెవెల్ అధికారి డా. రవి, బ్లాక్ లెవెల్ అధికారి డి. తారా సింగ్ కేంద్రాన్ని సందర్శించి పర్యవేక్షణ చేయడం జరిగింది.
మెదక్ జిల్లా నర్సాపురం బ్లాక్ లెవెల్ లో రెండు పరీక్ష కేంద్రాలు ఉన్నాయి. జడ్పీహెచ్ఎస్ బాయ్స్ నర్సాపూర్ 216 మంది విద్యార్థులు, విష్ణు హై స్కూల్ నర్సాపూర్



పరీక్షా కేంద్రంలో 173 మంది విద్యార్థులు, మొత్తము 389 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు. ఉదయము 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 నిమిషాల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి డి తారా సింగ్ గారు తెలిపారు.
1.పరీక్షా కేంద్రానికి ఉదయం 10:30 నిమిషాలకు చేరుకోవాలి
2. పరీక్ష వ్యవధి రెండు గంటలు
3.1:30 నిమిషాల కంటే ముందు హాలు నుండి బయటకు వెళ్లకూడదు.



4. అడ్మిట్ కార్డు తప్పనిసరిగా ఉండాలి.
5.నీలము /నలుపు బాల్ పాయింట్ పెన్ను మాత్రమే ఉపయోగించాలి.
5. మొత్తము 80 ప్రశ్నలుంటాయి
6.ఎలక్ట్రానిక్ పరికరాలు.అనుమతించబడవు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విట్టల్, ఉపాధ్యాయులు సామ్య నాయక్, శ్రీనివాస్ , గుంపస్వామి , సుధాకర్, పరమేశ్వరి మొదలైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఖబడ్దార్.. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...

- మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్..

**కబురు న్యూస్, వీణవంక, జనవరి 17.**
వీణవంక మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో మాజీ అధ్యక్షులు ఎండి సాహెబ్ హుస్సేన్ మాట్లాడుతూ..హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మితిమీరి మాట్లాడుతున్నారని అన్నారు.ఆరు గ్యారంటీలు పూర్తిగా అమలులోకి వస్తున్నాయని భయంతో, గజగజ వణుకుతూ తన భవిష్యత్ ఏమైతదో అనే ఉద్దేశంతో మితిమీరి మాట్లాడుతున్నరని, ఫార్ములా ఈ రేస్ కేసు ఒక దిక్కు విచారణ జరుగుతుంటా ఉంటే కడిగినా ముత్యం లాగా బయటికి వస్తున్న అని మీరు ధీమా వ్యక్తం చేయడం చాలా హాస్యాస్పదంగా ఉందని అన్నారు.విదేశీ కరెన్సీలు ఎందుకు చెల్లించారని,రిజర్వ్ బ్యాంక్ అనుమతి తీసుకున్నారా మంత్రిగా నిబంధనలు ఎలా ఉల్లంగించారని,మీ ఆదేశాలనే పాటించామని హెచ్ఎండిఏ మాజీ చీఫ్ ఇంజనీర్ చెప్పారని ప్రశ్నించారు.విదేశీ సమస్త ఫార్ములా -ఈ ఆపరేషన్ (ఎఫ్ఈహెూ) రూ 45.71 కోట్లు విదేశీ కరెన్సీ ఎందుకు చెల్లించారని,విదేశీ కరెన్సీ నిధులను



చెల్లింపులో పాటించాల్సిన నిబంధనలను మీరు ఎందుకు అనుసరించలేదు అని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి మీద మాట్లాడే స్థాయి మీది కాదని హెచ్చరించారు. మీ కెసిఆర్ లాగా మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసి రెండుసార్ల అధికారంలోకి వచ్చినారు కదా ఒక్క హామీనైనా మీరు నినబెట్టినారా అని ప్రశ్నించారు.డబుల్ బెడ్రూం ఇచ్చినారా, దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని చేసినారా, దళితునికి మూడు ఎకరాలు భూమి ఇస్తా అన్నారు ఇచ్చినారా ఇలా అనేక కార్యక్రమాలు మీరు పెండింగ్లో పెట్టి, లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి ప్రజల పైన భారం మోపి, ప్రతిపక్షంలో కూర్చొని మీరు స్థాయి గురించి మాట్లాడడం మా ప్రభుత్వం గురించి మాట్లాడడం సరి కాదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు గంగాడి రాజీ రెడ్డి, చదువు జైపాల్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, జున్నుతుల మధుకర్ రెడ్డి, కంకణాల జగదీశ్వర్ రెడ్డి మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పసుపు బోర్డుకు బడ్జెట్ లో నిధులు కేటాయించండి

## - కేంద్ర మంత్రి నిర్మల సీతారమన్ కలిసిన ఎంపీ అర్వింద్...

**కబురు న్యూస్,నిజామాబాద్,జనవరి 17 :**
నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఇటీవల పసుపు బోర్డు ఏర్పాటు చేసిన నేపథ్యంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కేంద్ర మంత్రి నిర్మలసీతారామన్ ను మర్యాద పూర్వకంగా కలిసారు.ఢిల్లీలోని కేంద్ర ఆర్థిక మంత్రి కార్యాలయంలో ఆమెను కలిసి నిజామాబాద్ కు పసుపు బోర్డు కేటాయించిన తర్వాత జరుగుతున్న పరిణామాల గురించి, రైతుల హర్షం పట్ల వివరించారు.వచ్చే నెలలో ప్రవేశపెట్టే కేంద్ర బడ్జెట్ లో పసుపు బోర్డుకు నిధులను కేటాయించాలని కోరారు.ఇది వరకే ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బోర్డు ఏర్పాటయిందని,అధికారుల నియామకం జరిగిందని,వ్యవస్థ గత నిర్మాణం కోసం నిధులను కేటాయించాలని కోరారు.



# రాజకీయాల్లో కుసంస్కారి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

- కుసంస్కారి అంటున్న ఏనుగు సుదర్శన్ రెడ్డి

- బిజెపి పార్టీ మేడ్చల్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి

కబురు న్యూస్, దినపత్రిక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మేడ్చల్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి. మేడ్చల్ నియోజకవర్గం లో గురువారం నాడు పలు అభివృద్ధి కార్యక్రమాల కొరకు విచ్చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డిని మేడ్చల్ ప్రభుత్వ ఆసుపత్రి విషయంలో ఆయన అలసత్వాన్ని ప్రశ్నించిన బిజెపి సీనియర్ నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డిపట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన అంశంపై పాతూరి సుధాకర్ రెడ్డిని కలిసిన తరువాత బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షురాలు జల్లి శైలజ,సీనియర్ నాయకులు మురళీధర్ గుప్తా జాకటప్రేమ దాస్ హేమలత రెడ్డి,యువ నాయకులు రాగం అర్జున్,వంశీ విజయ్,గౌలికర్ మహేష్,వంశీధర్ రెడ్డి తదితరులతో కలిసి సుదర్శన్ రెడ్డి ప్రెస్ మీట్.దాదాపు మూడు నాలుగు దశాబ్దాలుగా మల్లారెడ్డి విద్య వైద్యం పేరుతో పేదోళ్ల ను దోపిడీ చేస్తున్న సమయంలో ప్రజల పక్షాన సమాజంలో అనేకమంది పోరాటాలు చేశారు.అటువంటి వ్యక్తుల్లో మేడ్చల్ మున్సిపాలిటీ చెందిన పాతూరి సుధాకర్ రెడ్డి ఒకరు గత పది సంవత్సరాల కాలంలో ఎంపీగా ఎమ్మెల్యేగా నియోజకవర్గ సమస్యలపై అభివృద్ధి విషయంపై ఎటువంటి దృష్టి పెట్టని దౌర్భాగ్యుడు మల్లారెడ్డి.తన డబ్బు బలంతో ఎన్నికల్లో గెలుపొందడం తరువాత అధికార పార్టీలతో లాలూచీ రాజకీయాలు చేయడము మల్లారెడ్డికి వెన్నతో పెట్టిన విద్య.నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు సరైనటువంటి సౌకర్యాలు లేక కొట్టుమిట్టాడుతున్నటువంటి పరిస్థితి.పేద విద్యార్థులు విద్యను అభ్యసించడం కోసం డిగ్రీ కళాశాల కొరకు సంవత్సరాలుగాగోడువెల్లబోసుకున్న పట్టించుకోని పాపాత్ముడు మల్లారెడ్డి.లక్షకు పైగా జనాభా ఉన్న నియోజకవర్గ కేంద్రం మేడ్చల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమైన మల్లారెడ్డి.ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న సుధాకర్ రెడ్డి అన్న లాంటి వారి ప్రశ్నకు సమాధానం లేక ఆయనను జిగుత్సాకరంగా దూషించడం మల్లారెడ్డికేచెల్లింది.ఇకముందు మల్లారెడ్డి ప్రజాబాహుల్యంలో ప్రశ్నించే వారికి సమాధానం చెప్పలేక ఇటువంటి ఎదురు దాడికి దిగితే సహించేది లేదు.సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన సుధాకర్ అన్నకి పార్టీ పూర్తిగా అండగా ఉంటుంది. అని ఏనుగు సుదర్శన్ రెడ్డి చెప్పారు

# అల్వాల్ నూతన ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల పునఃప్రారంభం

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్యఆరోగ్య అధికారి
- డా. టి. రఘునాథ్ స్వామి





కబురు న్యూస్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా. . జనవరి 17

జిల్లాఅభివృద్ధి, సమన్వయం మానిటరింగ్ కమిటీ (డి ఐ ఎస్ హెచ్ ఏ ) సమావేశంలో జరిగిన చర్చల ప్రకారం అందించిన సూచనల మేరకు జిహెచ్ఎంసి హాల్, వెంకటాపూర్ లో ప్రస్తుతము పనిచేస్తున్న ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించే పిల్లలు, గర్భిణీలు, వృద్ధులకు ఎదురవుతున్న సమస్యల దృష్ట్యా, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య కార్యాలయం చర్యలు తీసుకుంది.అల్వాల్ లో నూతనంగా నిర్మించిన భవనంలో వైద్య సేవలను పునఃప్రారంభించి, అన్ని రోగులకుఅందుబాటులో ఉంచినట్లు తెలిపారు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. టి. రఘునాథ్ స్వామి ప్రకటించారు.ఈ సౌకర్యంలో పిల్లలు, గర్భిణీలు, మరియు వృద్ధులకు మరియు సామాన్య ప్రజలకు అవసరమైన వైద్య సేవలను సౌకర్యవంతమైన విధానంలో అందించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు అని పేర్కొన్నారు .జిల్లా వైద్య మరియు ఆరోగ్య కార్యాలయం ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలను అందించడానికి కట్టుబడి ఉన్నది మరియు అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఈ సదుపాయాలను ఉపయోగించుకోవాలని ప్రజలను అభ్యర్థించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు





కబురు న్యూస్, రామగిరి జనవరి 17.

రామగిరి మండలం వేంకట్రావుపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ బుర్ర శశికళ ముత్యాలు గౌడ్ సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటీనరీకాలని వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రేకుర్తి కంటి ఆసుపత్రి, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ ప్రభాకర్ మరియు డాక్టర్ శరణ్య ఆధ్వర్యంలో పరీక్షలు చేసి ఆపరేషన్ అవసరం ఉన్న వారిని ఎంపిక చేసి ఉచిత రవాణా సౌకర్యం కల్పించి రేకూర్తి హాస్పిటల్ తీసుకెళ్లడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షుడు మొలుమురి శ్రీనివాస్,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్ ధీటుగా కంటి ఆపరేషన్ రెకుర్తి హాస్పటల్లో అన్ని సౌకర్యాలు కల్పించి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుంది. భవిష్యత్తులో ఇంకా ఎంతో మంది పేదవారికి సహాయం చేయడం లక్ష్యంగా లయన్స్ క్లబ్ ముందుకు వెళ్తుందని తెలిపారు. మీ గ్రామంలో కూడా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలనుకుంటే లయన్స్ క్లబ్ ను సంప్రదించాలని కోరారు.ఇట్టి కార్యక్రమానికి సహకరించిన రేకుర్తి హాస్పిటల్ చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ సిదుర సురేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మేకల మారుతి యాదవ్, పరంకుసం శ్రీనివాస్ చారి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల మున్సిపల్ కు కరెంట్ కట్

- బకాయిల పెండింగ్ తో విద్యుత్ నిలిపివేసిన సెస్ అధికారులు
- నాలుగున్నర కోట్లకు పైగా బకాయి

కబురు న్యూస్,జనవరి 17.



సిరిసిల్ల మున్సిపల్ ఆఫీస్ కు కరెంటు కట్ అయ్యింది. విద్యుత్ బకాయిలు చెల్లించడం లేదంటూ సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయా నికి సెస్ అధికారులు శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేశారు. దాంతో అంధకారంలోనే మున్సిపల్ అధికారులు, సిబ్బంది కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో మున్సిపల్ ఉద్యోగులు కంప్యూటర్, ఇంటర్నెట్ సేవలను వినియోగించుకోలేకపోతున్నారు.కాగా ఇప్పటికే సెస్ కు సిరిసిల్ల మున్సిపల్ 4 కోట్ల, 58 లక్షల, 90 వేల, 749 రూపాయల విద్యుత్ బకాయిలు ఉన్నట్లు సెస్ అధికారులు తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ నెలలో, ఈ ఏడాది జనవరి నెల మొదట్లో మున్సిపల్ కార్యాలయానికి బకాయిలు చెల్లించాలని సెస్ అధికారులు నోటీసులు పంపించినట్లు తెలిసింది. అయినా సిరిసిల్ల మున్సిపాలిటీ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో విద్యుత్ సేవలను నిలిపివేసినట్లు సమాచారం.

# ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్



కబురు న్యూస్, రామగిరి జనవరి 17

రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు గారి ఆదేశాల మేరకు రామగుండం-3 & అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు శుక్రవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 175 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 61 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 26 మంది ఉద్యోగులు హాజరై, 21 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఎస్వోటుజియం జి.రఘుపతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, సాయికృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, డి.పి.ఎం.గుర్రం శ్రీహరి, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి: మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...

- క్యాంటీన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి..

కబురు న్యూస్, శంకరపట్నం జనవరి 17



మహిళలు ఆర్థికంగా స్వావలంబులై, మంచి వ్యాపారవేత్తలుగా ఎదగాలని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. బెజ్జంకి మండల కేంద్రంలో కల్లెపల్లి గ్రామానికి చెందిన అంబేద్కర్ మహిళా సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన “ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ను శుక్రవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలను కోటీశ్వరులుగా చేయడం” కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు స్వతంత్రంగా ఎదగాలంటే స్వయం ఉపాధి వైపు దృష్టి సారించి, ఇతరులపై ఆధారపడకుండా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.మానకొండూర్ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయడం ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలను అందిస్తున్నామని గుర్తుచేశారు. క్యాంటీన్లలో తయారు చేసే ఆహార పదార్థాలు, పచ్చళ్లు వంటి ఉత్పత్తులు శుభ్రతతోపాటు నాణ్యతను పాటిస్తే కస్టమర్ల విశ్వాసాన్ని సంపాదించవచ్చుని, తద్వారా వ్యాపార అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గ దామోదర్, బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఎఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, అలాగే పోతారం, చీలాపూర్ పల్లి, చీలాపూర్, గుండారం, బెజ్జంకి గ్రామాల పార్టీ అధ్యక్షులు కె. బాబు, కోటి, పి. ఉమేష్, పి. పోచయ్య, బి. రాజు తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాల ఉత్తర్వుల అందజేత



కబురు న్యూస్, రామగిరి జనవరి 17

రామగుండం-3 ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన 10 మందికి కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను శుక్రవారం జి.ఎం. కార్యాలయంనందు నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్ ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్ వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహించాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిసై విధులకు గైర్హాజరు కావద్దని, సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేసి మున్ముందు మంచి పదోన్నతులు సాధించి కుటుంబం తో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్.వెంకటరమణ, ఎస్వోటుజిఎం గుంజపడుగు రఘుపతి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో బీద ప్రజలకు వైద్య సేవలు అందించాలి.

- పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్.

కబురు న్యూస్, రామగిరి జనవరి 17.






గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు తక్కువ ధరలో వైద్య సేవలు అందించాలి అని పెద్దపెల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ కోరారు.శుక్రవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో కరీంనగర్ పట్టణానికి చెందిన డాక్టర్ కొమ్ము కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేకే న్యూరో మరియు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యొక్క క్యాలెండర్ ను శుక్రవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు గ్రామీణ ప్రాంతాల్లో ఎందరో బీద ప్రజలు ఉన్నారని వారికి వైద్య సేవలు అందించి ఆదుకోవాలని అన్నారు. బీదవారికి సేవ చేయడం పుణ్య కార్యక్రమము అని అన్నారు.అలాగే కరీంనగర్ పట్టణంలోని డాక్టర్ కొమ్ము కిరణ్ సైతం పేదవారికి సేవలు చేస్తున్నారని ఆయన గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన ఆయన పేద ప్రజల బాధ తెలుస్తుందని అందుకొరకే ఆయన పేదలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, జూలపల్లి మాజీ ఎంపీటీసీలు, బొల్లంపల్లి తిరుపతి గౌడ్, సేవ్వ శంకరయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సిలారం మల్లయ్య, మండల బిజెపి అధ్యక్షుడు కొయ్యడ సతీష్, జంగేపల్లి అజయ్, అన్నవేళ లక్ష్మీరాజం, ఆటో యూనియన్ అధ్యక్షుడు మట్ట నరసయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దాసరి రామస్వామి, అంబటి కనకయ్య, గుండారం గ్రామ కార్యదర్శి బచ్చుల భాస్కర్, ఇనగంటి ప్రభాకర్ రావు, గుర్రాల చంద్రమౌళి, రాజమల్లు , కో లేటి రమేష్, పాత్రికేయుడు జబ్బార్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



కబురు సినిమా జనవరి 17:
బాలీవుడ్‌లో ఉన్న సెల్ఫ్‌మేడ్ లేడీ యాక్టర్లలో టాప్‌లో

# ఎమర్జెన్సీకి అవార్డు పక్కా

ఉంటుంది కంగనారనౌత్. గ్లామరస్ పాత్రలతోపాటు పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ సినిమాలతో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. చాలా కాలంగా మంచి బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న ఈ యాక్టర్ కమ్ పొలిటిషియన్ తాజాగా ఎమర్జెన్సీ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ చిత్రాన్ని దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పాలనలో 1975 జూన్ 25 నుండి 1977 వరకు కొనసాగిన ఇండియన్ ఎమర్జెన్సీ ఆధారంగా తెరకెక్కించారు. ఎమర్జెన్సీ సమయంలో పౌరహక్కుల సస్పెన్షన్, ఇందిరా గాంధీ వ్యతిరేకుల అరెస్టుతోపాటు పలు కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయని తెలిసిందే. ఎమర్జెన్సీ టైంలో ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా నిలబడ్డ ప్రముఖ రాజకీయ వేత్త జయప్రకాశ్ నారాయణ్ (జేపీ) పాత్రలో పాపులర్ బాలీవుడ్ దర్శకనిర్మాత అనుపమ్ ఖేర్ నటించగా.. అటల్ బిహారీ వాజ్‌పేయిగా శ్రేయాస్ తల్పడే, భూమికా చావ్లా ఇతర కీలక పాత్రలు పోషించారు. పొలిటికల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో కంగనారనౌత్ ఇందిరాగాంధీ పాత్రలో నటించింది. నేడు (జనవరి 17న) ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. ఓ వైపు లీడ్ రోల్‌లో నటిస్తూనే.. మరోవైపు డైరెక్టర్‌గా మెగాఫోన్ పట్టింది. మరి కంగన రనౌత్ ఎమర్జెన్సీ గురించి నెట్టింట టాక్ ఎలా ఉందో తెలుసుకుందాం.





కబురు సినిమా జనవరి 17:
కథానాయకుడు సూర్య సినిమాల విషయంలో జోరు ప్రదర్శిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆర్.జె.బాలాజీ దర్శకత్వంలో ఓ చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. ఇది చిత్రీకరణ దశలో ఉండగానే తదుపరి సినిమా 'వాడివాసల్' కోసం సన్నాహాలు చేసుకుంటున్నారు. వెట్రిమారన్ దర్శకత్వంలో రూపొందనున్న ఈ చిత్రాన్ని కలైపులి ఎస్.థాను నిర్మించనున్నారు. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ ప్రాజెక్ట్ ఏప్రిల్‌లో చిత్రీకరణ ప్రారంభించుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇందులో ముఖ్య తారాగణాన్ని ఎంపిక చేసే పనిలో పడింది చిత్రబృందం. ఈ క్రమంలోనే ఇందులో సూర్యకు జోడీగా ఐశ్వర్య లక్ష్మిని ఖరారు చేయాలన్న ఆలోచన ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ చిత్ర విషయమై ఆమెతో సంప్రదింపులు చేసినట్లు తెలిసింది. దీనిపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశముంది. తమిళనాడు సంప్రదాయ క్రీడ జల్లికట్టుతో ముడిపడి ఉన్న ఆసక్తికర కథాంశంతో ఈ సినిమా ముస్తాబు కానుంది. ఇందులో సూర్య తండ్రీకొడుకుగా ద్విపాత్రాభినయం చేయనున్నట్లు ప్రచారం వినిపిస్తోంది. దీన్ని అంతర్జాతీయ సినిమాలా పలు విదేశీ భాషల్లోనూ రూపొందించే అవకాశమున్నట్లు తాజాగా చిత్ర నిర్మాత నుంచి స్పష్టత వచ్చింది.

# జోడీ కుదిరిందా?

## 'కంగువా' సౌండ్‌పై విమర్శలు.. స్పందించిన దేవీశ్రీ ప్రసాద్



సూర్య హీరోగా శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కంగువా' . ఎపిక్ ఫాంటసీ యాక్షన్ ఫిల్మ్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ చిత్రంలో కొన్ని సన్నివేశాల్లో భరించలేనంత సౌండ్‌ను ఉపయోగించారని కొందరు విమర్శించిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ విమర్శలపై ఆ సినిమా మ్యూజిక్ డైరెక్టర్ దేవీశ్రీ ప్రసాద్ స్పందించారు. మనం ఏది చేసినా విమర్శించేవారు ఉంటారని చెప్పారు.ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడిన దేవీశ్రీ ప్రసాద్ కంగువా సినిమా సౌండ్‌పై సోషల్ మీడియాలో వచ్చిన విమర్శల గురించి మాట్లాడారు. "నేను సోషల్ మీడియాలో వచ్చే ట్రోల్స్‌ను పట్టించుకోను. నా పని నేను చేసుకుంటూ వెళ్తాను. సోషల్ మీడియాలో పెట్టే ప్రతి పోస్ట్‌ను పరిశీలించే సమయం ఉన్నప్పటికీ.. మనం ఏది చేసినా విమర్శించేవారుంటారు. 'కంగువా' ఆల్బమ్ నాకు చాలా ఇష్టం. అందులోని 'మణిప్పు..' పాటపై ప్రశంసలు వచ్చాయి. అలాగే సూర్య అభిమానులు ఎంతోమంది ఇందులోని పాటలను సెలబ్రేట్ చేసుకున్నారు. సూర్య కూడా నాకు ఫోన్ చేసి పాటల గురించి అరగంట మాట్లాడారు. నా వర్క్‌ను ప్రశంసించారు. మేమంతా ఎంజాయ్ చేసిన సినిమా ఇది. ప్రతి సినిమాలో మంచి చెడులు ఉంటాయి. 'కంగువా' కోసం టీమ్ ఎంత కష్టపడిందో దాని విజువల్స్ నుంచి సూర్య నటన వరకూ అన్నిట్లో స్పష్టంగా కనిపిస్తుంది. కొందరికి 'కంగువా' నచ్చకపోయినప్పటికీ మేం ఈ సినిమా విషయంలో గర్వపడుతున్నాం" అని చెప్పారు.ఇక భారీ బడ్జెట్‌తో శివ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను అలరించలేకపోయింది. అయితే తాజాగా ఈ సినిమా ఆస్కార్ అవార్డుల బరిలో నిలిచిన విషయం తెలిసిందే. 97వ ఆస్కార్ అవార్డుల్లో ఉత్తమ చిత్రం విభాగంలో 'కంగువా' పోటీ పడనుంది. దీనికి సంబంధించిన నామినేషన్‌ల షార్ట్‌లిస్ట్ జనవరి 19న రానుంది.

# మహేష్ సినిమాలో ప్రియాంకా చోప్రా

### అమెరికా నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ప్రియాంకా



కబురు సినిమా జనవరి 17:
పాపులర్ అమెరికన్ సింగర్ నిక్ జోనస్‌ను పెళ్లి చేసుకున్న తర్వాత బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా హాలీవుడ్‌కు పరిమితమైపోయిందని తెలిసిందే. ఈ భామ రీఎంట్రీకి రెడీ అయినట్టు ఇప్పటికే వార్తలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. అయితే ఈ బ్యూటీ ఫైనల్‌గా ఎస్ఎస్ఎంబీ 29తో మళ్లీ సిల్వర్ స్క్రీన్‌పై మెరిసేందుకు రెడీ అవుతుందని బీటౌన్ సర్కిల్ టాక్. ఈ నేపథ్యంలో ప్రియాంకా చోప్రా గురువారం సాయంత్రం టొరంటో నుంచి హైదరాబాద్‌లో ల్యాండైంది. దీనిక్కారణం మహేశ్ బాబు చేయబోతున్న కొత్త సినిమానేనట. ప్రియాంకా చోజ్రా ఆర్‌ఆర్‌ఆర్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో వస్తోన్న గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 అనౌన్స్‌మెంట్ ఈవెంట్‌లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చిందని నెట్టింట కథనాలు రౌండప్ చేస్తున్నాయి. ప్రియాంకా చోప్రా తప్పకుండా ఎస్ఎస్ఎంబీ 29లో భాగం కావాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానని నెట్టింట ఓ అభిమాని కామెంట్ చేయగా ఆమె ఫైనల్ అయిందని భావిస్తున్నా. అయితే మాత్రం అద్భుతమైనదని చెప్పాలి.. అని మరో అభిమాని కామెంట్ చేశారు. ఇదే నిజమైతే ఐదేళ్ల తర్వాత ప్రియాంకా చోప్రా చేయబోతున్న భారతీయ సినిమా ఎస్ఎస్ఎంబీ 29 కానుంది. మరి దీనిపై కొన్ని గంటల్లో క్లారిటీ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2002లో తొలిసారి తమిళ సినిమాతో ఇండస్ట్రీ ఎంట్రీ ఇచ్చింది. ఈ బీహారీ సుందరి ఆ తర్వాత తన ఫోకస్ అంతా బాలీవుడ్‌పైనే పెట్టింది. తుఫాన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు కూడా హాయ్ చెప్పింది. ఈ సినిమా కోసం మహేశ్‌బాబు ఇప్పటికే మేకోవర్ మార్చుకుని.. లాంగ్ హెయిర్, గడ్డం, పోనీ టెయిల్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాడు. ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రానున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు.



# బరిలోకి ప్రభాస్

కబురు సినిమా జనవరి 17:
కథానాయకుడు ప్రభాస్.. దర్శకుడు హను రాఘవపూడి కలయికలో ఓ పాన్ ఇండియా చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇమాన్వి కథానాయిక. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా వచ్చే వారం నుంచి కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించుకోనున్నట్లు తెలిసింది. హైదరాబాద్‌లో జరగనున్న ఈ షెడ్యూల్‌లో ప్రభాస్ కూడా పాల్గొననున్నారని సమాచారం. దీనిలో భాగంగా ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలు తెరకెక్కించనున్నట్లు తెలుస్తోంది. 1940ల నేపథ్యంలో సాగే పీరియాడిక్ యాక్షన్ డ్రామా చిత్రమిది. చారిత్రక అంశాలతో ముడిపడి ఉండే ఈ సినిమాలో ప్రభాస్ రెండు కోణాల్లో సాగే పాత్రలో కనువిందు చేయనున్నట్లు ప్రచారం వినిపిస్తోంది. దీనికి 'ఫౌజీ' అనే పేరు పరిశీలనలో ఉంది.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com